


Regd.No : AP-03-0000025

# సింహగర్జన

www.simhagarjana.com




ప్రచురణ : పిఠాపురం సంపుటి : 2 సంచిక : 627 ఎడిటర్ : డా. సునీల్ కుమార్ యాండ్ర బుధవారం 31 డిసెంబర్ 2025 పేజీలు : 4 వెల : అమూల్యం

## మాట నిలబెట్టుకున్న పవన్ కల్యాణ్

-శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునికీకరణ పనులకు పవన్ కల్యాణ్ శంకుస్థాపన

-రూ. 20.77 కోట్ల అంచనా వ్యయంతో శంకరగుప్తం డ్రెయిన్ పనులకు శంకుస్థాపన

-క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా పాల్గొన్న డిప్యూటీ సీఎం

కోనసీమ జిల్లా అభివృద్ధి కార్యక్రమాల్లో మరో కీలక అడుగు పడింది. జిల్లా పరిధిలోని శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునికీకరణ పనులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, కోనసీమ జిల్లా కలెక్టర్, జల వనరుల శాఖ అధికారులు, ఇతర అధికారులు హాజరయ్యారు.



2

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, కోనసీమలోని కొబ్బరి రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని రూ. 20.77 కోట్ల అంచనా వ్యయంతో శంకరగుప్తం డ్రెయిన్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు ప్రారంభించామని తెలిపారు. ప్రత్యేకంగా, రాజోలు పర్యటనలో 45 రోజుల్లో సమస్యను పూర్తి చేయాలని హామీ ఇచ్చినప్పటికీ, 35 రోజుల్లోపే ఈ డ్రెయిన్ సమస్యకు ప్రభుత్వం పరిష్కారం చూపించింది. డ్రెయిన్ ఆధునికీకరణ ద్వారా జిల్లా అభివృద్ధిలో కొత్త దశ ప్రారంభంకానుంది. శంకరగుప్తంలోని వర్షకాల సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించడానికి ఇది దోహదపడనుంది.

## ట్రాన్స్‌జెండర్లకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్

-స్వయం ఉపాధి కోసం రూ.75 వేల వరకు ఆర్థిక సాయం

-నూటికి నూరు శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు

-జనవరి 31లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచన

2




## ఢిల్లీ గగనతలంపై సుదర్శన చక్రం..

-శత్రువుల డ్రోన్లు, మిసైళ్లను నిర్వీర్యం చేయడమే లక్ష్యం

-ఢిల్లీ గగనతల భద్రతపై కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు

-రూ. 5,181 కోట్ల అంచనాతో సుదర్శన చక్రం

-గగనతల ముప్పు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్రం ప్రత్యేక దృష్టి

దేశ రాజధాని ఢిల్లీ గగనతల భద్రతను మరింత బలోపేతం చేయడంపై కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఢిల్లీలోని అత్యంత సున్నితమైన వీఐపీ-89 జోన్ పరిధిలో గగనతల రక్షణను కట్టుదిట్టం చేసేందుకు దేశీయంగా అభివృద్ధి చేసిన ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డిఫెన్స్ వెపన్ సిస్టమ్స్ కొనుగోలుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ గగనతల రక్షణ వ్యవస్థను 'సుదర్శన చక్ర %-% ఫర్ ఢిల్లీ' అనే ఫ్రేమ్‌వర్క్‌లో భాగంగా పైలట్ ప్రాజెక్ట్‌గా అమలు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా దేశ రాజధాని చుట్టూ



2

సుమారు 30 కిలోమీటర్ల పరిధిలో ఎటువంటి గగనతల ముప్పు ఎదురైనా వెంటనే గుర్తించి, అడ్డుకునే సామర్థ్యం ఈ వ్యవస్థకు ఉంటుంది. డ్రోన్లు, మిసైళ్లు, శత్రు యుద్ధవిమానాల నుంచి వచ్చే ప్రమాదాలను ముందే గుర్తించి నిర్వీర్యం చేయడమే దీని ప్రధాన లక్ష్యం.

## అమిత్ షా వ్యాఖ్యల పై మమతా బెనర్జీ ఫైర్

-బెంగాల్‌లో ఉగ్రవాద నెట్‌వర్క్‌లు విస్తరిస్తున్నాయన్న అమిత్ షా

-పహల్గాం, ఢిల్లీ వంటి ప్రాంతాల్లో ఉగ్రదాడులు ఎవరు చేశారో చెప్పాలన్న మమత

-బీజేపీ నేతలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపాటు

బెంగాల్ రాజకీయాలు మరోసారి హాట్ టాపిక్‌గా మారాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బెంగాల్‌లో ఉగ్రవాద నెట్‌వర్క్‌లు విస్తరిస్తున్నాయంటూ అమిత్ షా వ్యాఖ్యానించడం పూర్తిగా రాజకీయ ప్రేరితమని మమత మండిపడ్డారు. బెంగాల్‌లోనే ఉగ్రవాదులు ఉంటే, పహల్గాం, ఢిల్లీ వంటి ప్రాంతాల్లో జరిగిన ఉగ్రదాడులు ఎవరు చేశారో చెప్పాలని ఆమె సూటిగా ప్రశ్నించారు. అలాగే,



2

బెంగాల్ ప్రభుత్వం భూమి ఇవ్వకపోవడం వల్లే సరిహద్దుల్లో కంచె నిర్మాణం జరగడం లేదన్న అమిత్ షా వ్యాఖ్యలను కూడా మమత తీవ్రంగా ఖండించారు. పెట్రాపోల్, చంగ్రబంధ సరిహద్దుల్లో ఇప్పటికే తమ ప్రభుత్వం అవసరమైన భూమిని కేంద్రానికి అప్పగించిందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సహకరించడంవల్లే అనేక రైల్వే ప్రాజెక్టులు బెంగాల్‌కు వచ్చాయని గుర్తు చేశారు. బీజేపీ నేతలు కావాలనే అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, అలాంటి మాటలను బెంగాల్ ప్రజలు ఎప్పటికీ నమ్మరని మమత స్పష్టం చేశారు

## దోచుకోవటం, దౌర్జన్యాలు చేయడమే జగన్ విధానం



2

## ప్రయాణికుల భద్రతే లక్ష్యం

హై విజిబిలిటీ బోర్డుల ఏర్పాటు





# ట్రాన్స్‌జెండర్లకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్

తెలంగాణలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. సమాజంలో ట్రాన్స్‌జెండర్లు (హిజ్రాలు) కూడా గౌరవప్రదమైన జీవనం సాగించేలా, ఆర్థికంగా సొంత కాళ్లపై నిలబడేలా భరోసా కల్పిస్తోంది. ఇందులో భాగంగా 2025%-%26 ఆర్థిక సంవత్సరానికి గాను ట్రాన్స్‌జెండర్లకు 100 శాతం సబ్సిడీతో రుణాలు అందించేందుకు ముందుకొచ్చింది. ఈ పథకం ద్వారా అర్హులైన వారికి రూ.75 వేల వరకు రుణం మంజూరు చేయనున్నారు. ఇది పూర్తిగా సబ్సిడీతో కూడుకున్నది కావడంతో లబ్ధిదారులు తిరిగి చెల్లించాల్సిన అవసరం ఉండదు. ఏదైనా రంగంలో నైపుణ్య శిక్షణ పొంది, సొంతంగా చిరు వ్యాపారం ప్రారంభించాలనుకునే వారికి ఈ సాయం అందిస్తారు. 18 నుంచి 55 ఏళ్ల వయస్సు ఉన్న ట్రాన్స్‌జెండర్లు ఈ పథకానికి అర్హులని దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్స్ సాధికారిత శాఖ అధికారులు తెలిపారు. హైదరాబాద్ జిల్లాకు సంబంధించి ఈ పథకం కింద 30 స్వయం ఉపాధి యూనిట్లను ప్రభుత్వం కేటాయించింది. ఆసక్తి గల అభ్యర్థులు నాంపల్లిలోని మనోరంజన్ కాంప్లెక్స్‌లో ఉన్న కార్యాలయంలో అవసరమైన ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలి. లేదా %షషష.షఎంష్.వశ్రీఖఅస్త్రుఖఖ.స్త్రశీజ.అఅ% వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. వచ్చే నెల (జనవరి) 31వ తేదీలోపు దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంది. అందిన దరఖాస్తులను జిల్లా స్థాయి కమిటీ పరిశీలించి అర్హులైన వారిని ఎంపిక చేస్తుంది. మరిన్ని వివరాల కోసం 9640452773 నంబర్‌ను సంప్రదించవచ్చు.

# ఏపీ గ్రూప్-2 అభ్యర్థులకు భారీ ఊరట

2023లో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) జారీ చేసిన గ్రూప్-2 నోటిఫికేషన్‌పై పలువురు అభ్యర్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ప్రధానంగా మహిళలు, దివ్యాంగులు, మాజీ సైనికులు (ఎక్స్-సర్వీస్‌మెన్), క్రీడాకారులకు కేటాయించిన ప్రత్యేక రిజర్వేషన్ పాయింట్లు నిబంధనల ప్రకారం లేవని పిటిషనర్లు ఆరోపించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా రిజర్వేషన్ రోస్టర్‌ను సరిచేసి, పాత నోటిఫికేషన్‌ను రద్దు చేసి కొత్తది జారీ చేయాలని కోరారు. దీనిపై సమగ్ర విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం.. పిటిషనర్ల వాదనలను తోసిపుచ్చుతూ తీర్పు వెలువరించింది. అన్ని పిటిషన్లను కొట్టివేయడంతో నియామక ప్రక్రియకు మార్గం సుగమమైంది. ఇప్పటికే గ్రూప్-2 ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలు పూర్తయిన నేపథ్యంలో, ఈ తీర్పు అభ్యర్థుల్లో కొత్త ఆశలు రేకెత్తించింది. రోస్టర్ పాయింట్ల వివాదంతో నియామకాలు ఎక్కడ ఆగిపోతాయోనని ఆందోళన చెందుతున్న అభ్యర్థులకు ఈ తీర్పు ఊరటనిచ్చింది. న్యాయపరమైన చిక్కులు తొలగిపోవడంతో ఏపీపీఎస్సీ తదుపరి నియామక ప్రక్రియను వేగవంతం చేసే అవకాశం ఉంది.

# ఢిల్లీ గగనతలంపై సుదర్శన చక్రం..

ఈ అత్యాధునిక ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను డీఆర్‌డీవో స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసింది. దీని అంచనా వ్యయం సుమారు రూ.5,181 కోట్లుగా పేర్కొంటున్నారు. ఇటీవల కాలంలో డ్రోన్ల ద్వారా దాడులు, గగనతల ముప్పులు పెరుగుతున్న నేపథ్యంలో దేశ రాజధాని భద్రతపై కేంద్రం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, భారత సైనిక సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దిశగా రక్షణ మంత్రిత్వశాఖ తాజాగా రూ.79 వేల కోట్ల విలువైన ఆయుధ సామగ్రి కొనుగోళ్లకు ఆమోదం తెలిపింది. ఈ పెద్ద ప్యాకేజీలో భాగంగానే ఢిల్లీకి సంబంధించిన ఈ గగనతల రక్షణ వ్యవస్థకు కూడా అంగీకారం తెలిపినట్లు సమాచారం. గమనించాల్సిన విషయం ఏమిటంటే, ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలోనే ప్రధాని నరేంద్ర మోదీ 'సుదర్శన చక్ర' వ్యవస్థ గురించి ప్రస్తావించారు. దేశంలోని వ్యూహాత్మకంగా కీలకమైన ప్రాంతాలు, పౌర కేంద్రాలు, జాతీయ ప్రాముఖ్యత కలిగిన ప్రాంతాలను గగనతల దాడుల నుంచి రక్షించేలా బహుళ అంచెల రక్షణ కవచాన్ని ఏర్పాటు చేయడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యమని అప్పుడే ప్రకటించారు. ఈ వ్యవస్థలో భాగంగా శత్రు క్షిపణులు, యుద్ధవిమానాలను గుర్తించే అధునాతన రాడార్ వ్యవస్థలు, వాటిని మధ్యలోనే కూల్చివేసే ఇంటర్‌సెప్టర్లు, అలాగే సైబర్ యుద్ధాన్ని ఎదుర్కొనే సామర్థ్యం కూడా ఉండనుంది. డీఆర్‌డీవో, ప్రైవేట్ రక్షణ సంస్థలు, భారత సైన్యం కలిసి ఈ భారీ ప్రాజెక్ట్‌ను అమలు చేయడానికి ఇప్పటికే ప్రాథమిక సన్నాహాలు ప్రారంభించినట్లు సమాచారం. మొత్తంగా చూస్తే, ఢిల్లీ గగనతల భద్రతను ఇనుమడింపజేసే దిశగా సుదర్శన చక్ర ప్రాజెక్ట్ దేశ రక్షణ రంగంలో మరో కీలక మైలురాయిగా నిలవనుందని రక్షణ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి

# ప్రయాణికుల భద్రతే లక్ష్యం

తెలుగు రాష్ట్రాల ప్రజలకు అతిపెద్ద పండుగైన సంక్రాంతి సమీపిస్తున్న వేళ, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తెలంగాణ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ముఖ్యంగా పండుగ సమయంలో అత్యంత రద్దీగా ఉండే హైదరాబాద్%-%విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జనవరి 8వ తేదీ నుంచే హైవేలపై వాహన రద్దీ గణనీయంగా పెరిగే అవకాశముందని అంచనా వేశారు. ఈ నేపథ్యంలో ప్రయాణికులు సురక్షితంగా, సజావుగా తమ గమ్యస్థానాలకు చేరుకునేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రద్దీ ఎక్కువగా ఉండే రోజుల్లో హైవేలపై మరమ్మతులు లేదా ఇతర కారణాలతో లేన్‌లను మూసివేసే పనులను పూర్తిగా నిలిపివేయాలని సూచించారు. వాహనాల రాకపోకలకు అన్ని లేన్‌లు అందుబాటులో ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. ట్రాఫిక్ జామ్‌లను నివారించేందుకు కీలకమైన ప్రాంతాల్లో, జంక్షన్ల వద్ద అదనపు ట్రాఫిక్ పోలీసులను మోహరించాలని మంత్రి ఆదేశించారు. అలాగే, ప్రయాణికులకు స్పష్టమైన సమాచారం ఇచ్చేలా సైన్ బోర్డులు, రాత్రి వేళల్లో కనిపించేలా హై విజిబిలిటీ బారికేడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు సంతోషంగా పండుగను జరుపుకునేలా, వారి ప్రయాణం సాఫీగా సాగేందుకు ప్రభుత్వం పూర్తి బాధ్యతతో పనిచేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భరోసా ఇచ్చారు.

# అమిత్ షా వ్యాఖ్యల పై మమతా బెనర్జీ ఫైర్

.ఇక ఎన్నికలకు ముందు కేంద్ర ప్రభుత్వం 'ఎస్ఐఆర్' పేరుతో రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిరపర్చేందుకు కుట్ర పన్నుతోందని మమత తీవ్ర ఆరోపణలు చేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ఇంత హడావిడిగా ఎందుకు చేపడుతున్నారని కేంద్రాన్ని ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ నుంచి వస్తున్న ఒత్తిడిని తట్టుకోలేక పలువురు బూత్ లెవల్ అధికారులు, ఇతర సిబ్బంది మానసిక ఒత్తిడితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో సుమారు 1.5 కోట్ల మంది పేర్లను తొలగించేందుకు ప్రయత్నం జరుగుతోందని మమత ఆరోపించారు. ముఖ్యంగా ఆదివాసీలు, అణగారిన వర్గాలను లక్ష్యంగా చేసుకుని ఈ ప్రక్రియను నడుపుతున్నారని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే ఇలాంటి చర్యలను తమ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని, బెంగాల్ ప్రజల హక్కుల కోసం చివరి వరకు పోరాడతామని మమతా బెనర్జీ స్పష్టం చేశారు.

# దోచుకోవటం, దౌర్జన్యాలు చేయడమే జగన్ విధానం

మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. జగన్ అంటేనే ఒక ఫెయిల్యూర్ పొలిటీషియన్ అంటూ వ్యాఖ్యలు చేశారు. దోచుకోవటం, దౌర్జన్యాలు చేయడం , ప్రజలను మభ్యపెట్టే కార్యక్రమాలు చేయడమే అతని విధానమన్నారు. తన విలాసవంతమైన నివాసం కోసం రిషికొండలో రూ.400 కోట్ల ప్రజల సొమ్ముతో విలాసవంతమైన భవనాన్ని కట్టుకున్నారని మండిపడ్డారు

రుషికొండ భవనానికి, యోగాకి లింకు పెడుతున్నాడు అంటే ఇలాంటి వ్యక్తులు ఉండటం దురదృష్టకరమన్నారు. యోగా అనేది మన సనాతనమైన ఆస్తి అని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చొరవతో 2014 నుంచి ప్రతి సంవత్సరం దేశంలో ఒక్కో ప్రాంతంలో నిర్వహిస్తున్నారని అన్నారు. వైజాగ్‌లో నిర్వహించిన యోగా డే ఖర్చు రూ.18 కోట్లు అని.. దానిని కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు. యోగా వల్ల ప్రజల మానసిక శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. ఏపీ ప్రభుత్వం నెల రోజుల పాటు యోగాపై ప్రజలకు అవగాహన కల్పిస్తే, అవగాహన లేని జగన్ దానిని రాజకీయం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ గురించి ఏం మాట్లాడాలో అర్థం కావట్లేదన్నారు. అతనికి ప్రజలే తగిన తీర్పునిచ్చారని తెలిపారు. స్టీల్ ప్లాంట్‌ను మరలా రివైజ్ చేస్తున్నామని.... లాభాలలో నడుస్తోందని అన్నారు. అభివృద్ధి చేస్తున్నా ప్రజలను తప్పుదోవ పట్టించే దుర్మార్గమైన మనస్తత్వం కలిగిన వ్యక్తిగా జగన్ ఉన్నారంటూ విరుచుకుపడ్డారు. ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రం అభివృద్ధి చెందటం జగన్మోహన్ రెడ్డికి ఇష్టం లేదన్నారు. జగన్ ఇలాంటి కార్యక్రమాలు చేస్తే వైఎస్ఆర్ పార్టీ సమాధిగా మారి పోతుందంటూ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

# అద్దంకి, కందుకూరు ప్రజల ఆకాంక్ష నెరవేరింది:

అద్దంకి, కందుకూరు నియోజకవర్గ ప్రజల ఆకాంక్షను మన్నిస్తూ, ఆ ప్రాంతాలను తిరిగి ప్రకాశం జిల్లాలో కలుపుతూ రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం ఎంతో సంతోషదాయకమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నేడు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం చేసిన అశాస్త్రీయ జిల్లాల విభజనను సరిదిద్దుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. యువగళం పాదయాత్ర సమయంలో నారా లోకేశ్ ఇచ్చిన హామీని గుర్తుచేస్తూ, కందుకూరు, అద్దంకి ప్రాంతాలను ప్రకాశం జిల్లాలో తిరిగి విలీనం చేయడం శుభపరిణామమన్నారు. ముఖ్యంగా 2012 నుంచి అద్దంకి ప్రాంత ప్రజలు తమ రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం, పాలనా సౌలభ్యం కోసం రెవెన్యూ డివిజన్ కావాలని కోరుతున్నారని, వారి విజ్ఞప్తిని మన్నించి అద్దంకిని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఇన్నాళ్లు బాపట్ల జిల్లా పరిధిలో ఉండటం వల్ల అద్దంకి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, తాజా నిర్ణయంతో ఆ కష్టాలు తీరనున్నాయని వివరించారు.

### దుర్గగుడిలో అంతరాయంపై వివరణ

ఇటీవల విజయవాడ కనకదుర్గ ఆలయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంపై మంత్రి స్పష్టత ఇచ్చారు. ఇది కేవలం అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంగా జరిగిన ఘటన అని, విద్యుత్ సరఫరాలో సాంకేతిక లోపాలు లేవని స్పష్టం చేశారు. కరెంట్ కేవలం 10 నిమిషాలు మాత్రమే నిలిచిపోయిందని, విషయం తెలిసిన వెంటనే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండేందుకు జనవరి 6 లేదా 7 తేదీల్లో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఈవో, ఇతర ముఖ్య అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ చిన్న పొరపాటును ఆసరాగా చేసుకుని రాజకీయ విమర్శలు చేయడం తగదని వైసీపీ నేతలకు హితవు పలికారు. ప్రజల మనోభావాలతో ముడిపడిన అంశాలపై అనవసర రాద్ధాంతం చేయడం, ప్రతి సాధారణ విషయాన్ని రాజకీయాలకు వాడుకోవడం వైసీపీ నాయకులకు అలవాటుగా మారిపోయిందని మంత్రి మండిపడ్డారు. ఏ ధర్మాన్నైనా, సంప్రదాయాలనైనా చిత్తశుద్ధితో కాపాడేది ఒక్క కూటమి ప్రభుత్వమేనని గొట్టిపాటి రవికుమార్ ఉద్ఘాటించారు.

# మిత్రుడు బీద రవిచంద్రకు శుభాకాంక్షలు తెలిపిన. కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి





కావలి,
తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన బీద రవిచంద్రకి కావలి శాసనసభ్యులు కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మంగళవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లో బీదరవిచంద్ర ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. జిల్లా అధ్యక్ష పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా రవిచంద్రకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఈ బాధ్యతను విజయవంతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. జిల్లా అధ్యక్ష పదవి లభించడం పట్ల ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఇద్దరూ సుదీర్ఘంగా రెండు గంటలు సేపు పలు అంశాల మీద చర్చించుకున్నారు. కావలి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న కావలి ఎమ్మెల్యేకు బీద రవిచంద్ర కు జిల్లా రావడం అభివృద్ధి పరుగులు పెడుతుందని ప్రజల ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

# వాడపల్లి దేవస్థానం చైర్మన్ ని సత్కరించిన నర్సరీ అసోసియేషన్ పాలక సభ్యులు.



కడియం
కడియం మండలం, కడియపులంక లోనీ సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రత్నం అయ్యప్ప ఆధ్వర్యంలో కోనసీమ తిరుమల గా పేరు గాంచిన వాడపల్లి దేవస్థానం చైర్మన్ గా నియమితులు అయి ప్రమాణ స్వీకారం చేసిన ముదునూరి వెంకటరాజు ని ఆత్రేయపురం లో ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు రత్నం అయ్యప్ప, ఉప అధ్యక్షులు బోడపాటి గోపి, జనరల్ సెక్రటరీ కొండేపూడి నాగు, సెక్రటరీ తడాల నాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ గాజుల రత్తయ్య,ట్రెజరర్ రత్నం బాబ్జీ, జాయింట్ ట్రెజరర్ పిల్లా శ్రీనివాస్, డైరెక్టర్ గాద నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# రూపాంతర లూథరన్ దేవాలయము లో క్రిస్టమస్ ఆరాధన మహోత్సవం

కడియం
కడియం మండలం పొట్టిలంక గ్రామంలో రూపాంతర లూథరన్ దేవాలయము లో క్రిస్టమస్ ఆరాధన మహోత్సవము వేడుకలను సంఘ ఆధ్వర్యంలో ఉదయం 11గంటల నుండి ప్రేమ విందు ఏర్పాటు చేయడం జరిగింది అధిక సంఖ్యలో విశ్వాసులు సహోదరీ సహోదరులు ప్రేమ విందు స్వీకరించడం జరిగింది సంఘ కాపరి రెవరెండ్ ఈ, నవీన్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. మానవాళి రక్షణకొరకు క్రీస్తు భువి పై జన్మించిన శుభదినమే క్రిస్మస్ అని అన్నారు. ఏసు క్రీస్తు జన్మ వెనుక ఉన్న అసలు సందేశాన్ని వివరించారు. ప్రేమ, క్షమ, త్యాగం, మానవత్వం వంటి విలువలు ఈ ప్రపంచానికి ఎంత అవసరమో ఆయన తన ఉపన్యాసంలో స్పష్టంగా చెప్పారు. సి ఆర్,అర్, జోషఫ్, సంఘ ట్రెజరర్ సంఘ పెద్దలు, స్త్రీల సమాజం, సండే స్కూల్ సమాజం, యూత్ సభ్యులు, మరియు గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

# చిల్ల చెట్లు వేలం పాట ద్వారా ఆదాయం రూ.4.10లక్షలు

వలేటివారిపాలెం మండలంలోని నలదలపూరు పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూములు, కుంటలలోని చిల్ల చెట్లు వేలం పాట ద్వారా ఆదాయం రూ.4,10,000లు వచ్చినట్లు డిప్యూటీ ఎంపీడీవో రాంబాబు తెలిపారు. స్థానిక గ్రామ సచివాలయంలో సర్పంచి దువ్వూరి కృపమ్మ అధ్యక్షతన బహిరంగ వేలం పాటను మంగళవారం నిర్వహించారు. 17 మంది వేలం పాటలో పాల్గొనగా ఊటుకూరి కోటేశ్వరరావు అత్యధికంగా రూ.4.10లక్షలకు పాడి దక్కించుకున్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





## ఏపీలో న్యూ ఇయర్ సందర్భంగా వైన్ షాపుల సమయం పొడిగింపు

గుంటూరు జిల్లా ఇన్చార్జి
30 12 25..డిసెంబర్ 31వ తేదీ మరియు జనవరి 1వ తేదీలలో అర్ధరాత్రి 12 గంటల వరకు వైన్ షాపులు, 1 గంట వరకు బార్లు తెరిచి ఉంచేందుకు అనుమతి ఇచ్చిన ఏపీ ప్రభుత్వం

## ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగుల పదోన్నతుల్లో కీలక మార్పులు.. -ప్రభుత్వం కొత్త విధానం



అమరావతి :..
ఏపీ ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగుల పదోన్నతులకు సంబంధించి కీలక విధాన నిర్ణయం తీసుకుంది. ఇకపై డిపార్ట్మెంటల్ ప్రమోషన్ కమిటీ మెరిట్ రేటింగ్ రిపోర్ట్ తో పాటు, వార్షిక రహస్య నివేదికలను కూడా పరిగణనలోకి తీసుకుంటుంది. ఈ కొత్త నిబంధనలు మొదటి స్థాయి గెజిటెడ్ అధికారుల పదోన్నతులకు వర్తిస్తాయి. 2025-26 ఆర్థిక సంవత్సరం నుండి గత ఐదేళ్లలో నాలుగేళ్ల మెరిట్ రేటింగ్ రిపోర్ట్, వార్షిక రహస్య నివేదికలను ఆధారంగా తీసుకుంటారు.

## ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారి దర్శించుకున్న నలకదొడ్డి టిడిపి గ్రామ అధ్యక్షుడు బత్తిన రాజశేఖర్....

పత్తికొండ
పత్తికొండ:వైకుంఠ ఏకాదశి పర్వదినాన సందర్భంగా పత్తికొండ పట్టణంలోనే వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వాములవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్న పత్తికొండ మండలం నలకదొడ్డి టిడిపి గ్రామ అధ్యక్షుడు బత్తిన రాజశేఖర్ మంగళవారం వైకుంఠ ముక్కోటి ఏకాదశి సందర్భంగా పత్తికొండ పట్టణంలోనే దేవాలయాలని భక్తులతో పోటెత్తాయి ఈ సందర్భంగా బత్తిన రాజశేఖర్ మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి సమయాల్లో ఉత్తరం ద్వారా భక్తులకు స్వామివారు దర్శమిస్తారని స్వామివారిని కొల్చిన వారికి కొంగు బంగారం అవుతుందని పెద్దలు పురాణాలు శాస్త్రాలు చెబుతున్నాయని అన్నారు.ఏడాదికి ఒకసారి దర్శనం ఇచ్చే వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధతో స్వామివారిని దర్శించుకోవడం కుటుంబాలకు మంచి జరుగుతుందని అన్నారు.



## మదన వేణుగోపాల స్వామి వారిని దర్శించుకున్న కనిగిరి డీస్పీ సాయి ఈశ్వర్

ప్రకాశం జిల్లా, సింహగర్జన ప్రతినిధి (ముత్యాల నరేష్ రెడ్డి) డిసెంబర్ 30 : ముక్కోటి ఏకాదశి సందర్భంగా పామూరులో వేంచేసియున్న శ్రీ మదన వేణుగోపాల స్వామి వారిని కనిగిరి డీస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ వారి కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామి వారి శేష వస్త్రములతో సత్కరించి, తీర్థ ప్రసాదములు అందజేశారు.

## కనిగిరి నియోజకవర్గ స్థాయి సోషల్ మీడియా విస్తృత సమావేశం

ప్రకాశం జిల్లా, సింహగర్జన ప్రతినిధి (ముత్యాల నరేష్ రెడ్డి) డిసెంబర్ 30 : ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్సీపీ అధ్యక్షుడు డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ సోషల్ మీడియా మిత్రులకు విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియా కేసుల మీద అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో సి.యస్.పురం మండలం



వైయస్సార్సీపి మండల అధ్యక్షుడు పాలుగుల్ల మల్లికార్జున రెడ్డి, వైస్ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా మిత్రులకు బహుమతులు అందజేసి, అనంతరం ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు.

## జిల్లా జాయింట్ కలెక్టర్ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీసిఆర్పిఎఫ్ సభ్యులు



ప్రకాశం జిల్లా, సింహగర్జన ప్రతినిధి (ముత్యాల నరేష్ రెడ్డి) డిసెంబర్ 30 : ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం (ఏపీసిఆర్పిఎఫ్) అధ్యక్షుడు కుడారి తిరుపాల్ మరియు సౌత్ జోన్ అధ్యక్షుడు మేకపాటి మాలాద్రి నాయుడు, శ్యామ్ దాన్, సువర్ణమ్మ, సింగవరపు సురేందర్ రెడ్డి, కె.మల్లికార్జున తదితరులు నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లును కలిసి ప్రజా ఇబ్బందులు పడుతున్న సమస్యలను జాయింట్ కలెక్టర్కుతెలియజేశారు. ఈ సందర్భంగా పలు ప్రజా సమస్యలపై జాయింట్ కలెక్టర్ తో చర్చించడం జరిగిందని (ఏపీసిఆర్పిఎఫ్) అధ్యక్షుడు కుడారి తిరుపాల్ తెలిపారు.




## నూతన సంవత్సర వేడుకలు మద్యంతో వద్దు

గొల్లప్రోలు, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 30 : మద్యం మాదకద్రవ్యాలకు దూరంగా ఇంటిలో కుటుంబంతో కలిసి యువత నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ జిల్లా కన్వీనర్ ఎన్.సూర్యనారాయణ తెలిపారు. మద్యం మాదకద్రవ్యాలు లేకుండా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని మంగళవారం పట్టణంలో జన విజ్ఞాన వేదిక మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. మద్యం, గంజాయి వద్దంటూ తాగొద్దు నాన్నలు, అన్నయ్యలు అంటూ నినదించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేకమంది ప్రాణాలు కోల్పోయి, కొంతమంది వికలాంగులు, విధవరాండ్రులు అవుతూ కుటుంబాలు విచ్ఛమవుతున్నాయన్నారు. మద్యం సేవించడం వల్ల వారి కుటుంబమే కాకుండా ప్రమాదంలో వేరొక కుటుంబానికి తీరని నష్టం జరుగుతుందన్నారు. కాబట్టి ప్రభుత్వం మధ్యాన్ని ఒక ఆదాయ వనరుగా కాకుండా ప్రజల ఆరోగ్యంపై దృష్టిఉంచి నేడు, రేపు మద్యం షాపులను మూసివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ ఆడపా వెంకటరావు, లెక్చరర్ కె.వి.సర్వేశ్వరరావు, జి.విశ్వ వీరస్వామి, జి.విజయ్ కుమార్ జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు ఏలేటి నానిబాబు, తాతపూడి సాల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సత్యదేవుడి ఉత్తరద్వార దర్శనం

అన్నవరం, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 30 : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరంలో వైకుఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని సత్యదేవుడి సన్నిధిలో స్వామి అమ్మవార్లు ఉత్తర ద్వారం మీదుగా భక్తులకు దర్శనమిచ్చారు. వేకువజామున రెండు గంటలకు స్వామి, అమ్మవార్లను సుప్రభాత సేవతో మేల్కొలిపి అభ్యంగన స్నానం ఆచరింపజేసి నూతన పట్టువస్త్రాలను ధరింపజేశారు. 4 గంటల నుంచి 5 గంటల వరకు ప్రధాన



ఆలయంలో విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం 5 గంటల నుంచి భక్తులను ఉత్తర ద్వార దర్శనానికి అనుమతించారు. శేషపాన్పుపై పవళిస్తున్న విష్ణుమూర్తిగా సత్యదేవుడు, ఆయన పాదాలను సుతిమెత్తగా ఒత్తుతున్న దేవేరిగా అమ్మవార్లను అలంకరించారు. వేలాదిగా భక్తులు స్వామివార్ల దర్శనానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా ఉత్తర ద్వార మార్గాన్ని, ప్రధాన




ఆలయాన్ని పుష్పాలతో అలంకరింపజేశారు. ప్రత్యేక పూజల్లో ఆలయ చైర్మన్ ఐ.వి.రోహిత్, ఆలయ కార్యనిర్వాణాధికారి వేంద్ర త్రినాథరావు దంపతులు పాల్గొన్నారు. అనంతరం 10 గంటలకు స్వామి అమ్మవార్లను వెండి రథంపై ఆలయ ప్రధాన రాజగోపురం చుట్టూ భక్తుల గోవింద నామస్మరణతో, పండితుల ఆధ్వర్యంలో ఊరేగింపు చేయించారు. భారీ సంఖ్యలో స్వామి, అమ్మవార్లను భక్తులు, గ్రామస్తులు దర్శించుకున్నారు.

## విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ముమ్మిడివరం శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు



తాళ్లరేవు, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 30 : తాళ్లరేవు మండలంలో ప్రభుత్వ విప్ ముమ్మిడివరం శాసనసభ్యుడు దాట్ల సుబ్బరాజు మండలంలో భారీగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఇందులో భాగంగా మొదట తాళ్లరేవు సిహెచ్సిలో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం సీతారామపురం గ్రామం, లక్ష్మిపతిపురం గ్రామం, పెద్ద బొడ్డు వెంకటయ్య పాలెం, పత్తిగొంది, గోవలంక, గ్రామాలలో విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యుడు మాట్లాడుతూ మన కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందని ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతున్నారని, ప్రజలంతా ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణలో భాగంగా అన్ని గ్రామాలలోనూ విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్లు, వివిధ సంఘాల నాయకులు, మహిళా సంఘాలు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సి.యస్.పురం రామాలయం ప్రత్యేక పూజలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు బోయళ్ళ నారాయణరెడ్డి

ప్రకాశం జిల్లా, సింహగర్జన ప్రతినిధి (ముత్యాల నరేష్ రెడ్డి) డిసెంబర్ 30 : ప్రకాశం జిల్లా సి.యస్.పురం మండలం ముక్కోటి ఏకాదశి సందర్భంగా మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు బోయళ్ల నారాయణరెడ్డి రామాలయంలో జరుగుతున్న ప్రత్యేక పూజలలో పాల్గొని,



సీతారాముల వారిని దర్శించుకున్నారు. ఆయన వెంట మన్నేపల్లి శ్రీను, పాలకొల్లు వెంకటరెడ్డి, రేనాటి వెంకటేశ్వర్లు, గ్రంధి హేమ, బోయిన మహేంద్రా బాలు తదితరులున్నారు.

# ఆర్థిక అక్షరాస్యత పై మహిళలు పట్టు సాధించాలి

**- డిపిఎం ఉసిరిపాటి సుబ్బారావు.**

రేపల్లె 30 12 25.ఆర్థిక అక్షరాస్యతపై శిక్షణ తరగతులు రేపల్లె పట్టడం లోని స్థానిక మండల మహిళా సమాఖ్య భవనం నందు ఆదివారం జరిగింది. ఆర్థిక క్రమశిక్షణపై అక్షరాస్యతపై శిక్షణా కార్యక్రమాన్ని డిపిఎం ఉసిరిపాటి సుబ్బారావు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం రేపల్లె నియోజకవర్గం, వేమూరు నియోజకవర్గంలోని అన్ని సంఘాలకు ఆర్థిక పరమైనటువంటి అక్షరాస్యత పైన సంఘాలకు శిక్షణ ఇవ్వాలని, అలాంటి వారికి ఎటువంటి రుణాలు అయినా బ్యాంకులో గాని, శ్రీనిధిలో తీసుకోవాలని ఎట్టి పరిస్థితుల్లో కూడా బయటికి వెళ్ళకూడదని అప్పుల బారిన పడకుండా స్వయం సహాయక సంఘ సభ్యులు అందరూ కూడా మరి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అవగాహన లేని కొంతమంది స్వయం సహాయక సంఘాల సభ్యులే ప్రైవేటు రుణాలకు వెళ్లి అధిక వడ్డీలు అత్తలేక ప్రైవేట్ ఏజెంట్ల చేతిలో బలవుతూ కుటుంబాలు చిన్న బిన్న మౌతు పచ్చని కుటుంబాలు సర్వనాశనం అవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అవసరాలకు తగ్గట్టుగా బ్యాంకు రుణాలు మంజూరు చేస్తారని, ఆ సంఘ సభ్యులు యొక్క పెన్షన్స్ గాని, సీఎం కేజీబీవీ పథకాలను కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాలు ప్రతి లబ్ధి దారునికి అందేలా ప్రయత్నం చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు లింకేజ్




లక్ష్మణాచారి పాల్గొని శిక్షణ నిర్వహించడం జరిగింది. డిపిఎం ఫైనాన్స్ ఉసిరిపాటి సుబ్బారావు, స్థానిక ఏపిఎం గోపి, క్లస్టర్ స్థాయి సీసీలు, దున్న ఆనంద్, ఎం. లక్ష్మీ సోమేశ్వరి, ఎస్ పూర్ణ, మహమ్మద్ నూరిన్ ఇస్రా , ఎం. ఎస్. ఏ. పి. ప్రసన్న పాల్గొనడం జరిగింది.






Sreemitra TOWNSHIPS PVT. LTD.
NCD NIKHILA CONSTRUCTIONS AND DEVELOPERS
MUKUNDA JEWELLERY
BHAMA EMPORIO
VIYARA
Shreenija
OUR PARTNERS
FNCC
MERA HOARDINGS
సింహగర్జన
PRACHARAM MEDIA WE BUILD YOUR BRAND

Published and Owned by Yandra Sri Veera Venkata Suneel Kumar, Door No : 14-1-52, Beside Union Bank of India, Main Road, Pithapuram, Kakinada District, AP, Pin : 533450. Cell - 9966655091. Registration No : AP-03-0000025, Email ID : kumarjournalist555@gmail.com, Editor : Dr Suneelkumar Yandra, Chief Editor : Maddirala Roja, www.simhagarjana.com